23/3/57

గోలకొండ పత్రిక
హైదరాబాదు (దక్కన్)

చందా వివరాలు:
సంవత్సరమునకు రు. 25- 0-0
అర్ధ „ 13- 0-0
మూడుమాసాలకు 6-12-0
సంపుటము 11
సంచిక 77
పేజీలు 4
విడిపత్రిక 0-1-0

హైదరాబాద్ 23 - 3 - 1957 శనివారం

తెలంగాణ జాతీయ దినపత్రిక

Estd 1925 Reg 45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

100735

జి. వి. రెడ్డి & కో రిజిస్టర్డ్
గోపాలపురం
మహాపాడు
కాపిలాగు పులవ ఉదిరం
అధ్యక్షులు

అభివృద్ధికై ప్రభుత్వానికి చేయూతనివ్వ సంకల్పించండి

బనంతగిరి బాగ్‌లో అగ్నిప్రమాదం: ఒక బాలుని మృతి

21 కుటీరాలు భస్మం, దాదాపు మూడు వేలనష్టంఅంచనా

హైదరాబాద్, మార్చి 23 - ఈరోజు మధ్యాహ్నం బనంతగిరి బాగ్‌లో అగ్నిప్రమాదం సంభవించి 24 కుటీరాలు భస్మమయ్యాయి- ఈ ప్రమాదంవల్ల అరిగినవన్నం రు- 3వేలు అని అందినా చేయబడుతున్నది- అగ్నినిర్వాపక దళంవచ్చి మంట లార్పింది.

ఈ మంటల్లో యోసయ్య అను పిల్లవాని శరీరం బాగా కాలిపోయింది- ఆ పిల్లవాడు ఆసుపత్రిలో చనిపోయాడు కూడా.

అగ్నిప్రమాద కారణాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(ఎ-ఎన్-ఎన్)

(రాష్ట్రంలో మరికొన్ని అగ్నిప్రమాదాల సమాచారం జిల్లా పేజీలో—పం॥)

"నెహోలియన్‌కే తప్పలేదు ఓటమి, ఇకనేనా?"—శ్రీగిరి

హైదరాబాద్, మార్చి 22

"రాజకీయంగానరాజయాలంటూ నాకన్నదూ సంభవించి ఉండలేదు; కాని, నెహోలియన్ అంతటివాడికి వాటర్లూ యుద్ధ లో ఓటమిప్రాప్తించినప్పుడుగింకి నాబ్రతుఓటమితప్పాలి?" అని కేంద్ర మంత్రి శ్రీ వి-వి-గిరి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికాక లేఖద్వారా పేర్కొన్నారు. శ్రీ గిరి జార్జిపురం లోక సభ జనరల్ స్థానంలో ఓడిపోవలసి వచ్చిన విషయం పాఠకులెరిగినదే.

ఈ లేఖను నేడు రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చదివారు.

రంప చోడవరం వద్ద ఇసుప గనులు

ఏజన్సీ ప్రాంతంలో 'గ్రాఫైట్' ఆధ్రకాలుకూడ దొరుక గలవట

హైదరాబాద్, మార్చి 22

తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతంలో లోహఖనిజం, గ్రాఫైట్, అభ్రకం తదితర ఖనిజాలు ఉన్నవని వీటిపై సర్వే జరిగిందనీ అన్వేషణగా ఉన్న పరిశ్రమల మంత్రి తిరుపుర స్థానాకమంత్రి శ్రీ కానూ ప్రశ్నోపనంద రెడ్డిగారు నేటి శాసన సభలో మహ్మద్ తహిల్ ప్రశ్నకు జవాబిచ్చారు

భద్రాచలం, చోడవరం, ఎల్లవరం కాలూకాల్లో గ్రాఫైట్ కాగా దొరుక గలదనీ, రంపచోడవరం కొండల్లో ఇసుప (కాలు) దొరుక తుందనీ పరీక్షల్లో తేలినట్లాయన వివరించారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో వ్యవసాయ పనిముట్ల తయ్యారీకై ఒకటి ప్రత్యేకంగాను, మరో రెండు ఇంజనీరింగ్ వర్క్‌షాపులు స్థాపించ తలపెట్టబడినట్లుకూడా ఆయన శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. ప్రస్తుతం ఉత్పత్తి శిక్షణ కేంద్రాలేగాని పరిశ్రమా వర్క్‌షాపులంటూ లేవు.

సోషలిస్టు నాయకుడు డా॥ రాంమనోహర్ లోహియా బొంబాయి నుండి విమానంలో నిన్న యిక్కడికి వచ్చారు. నేడాయన హిన్దుస్థాన్‌గజ్ లో ఒక సమావేశంలో ప్రసంగిస్తారు.

ఢిల్లీ చర్చలకై జారింగ్ రాక

న్యూఢిల్లీ, మార్చి 22

కాశ్మీర్ సమస్యపై ప్రత్యేక సంప్రదింపులకు గాను రంగబడిన యు. ఎన్- ప్రతినిధి గన్నార్ జారింగ్ ఈ సాయంత్రం కరాచీనుండి ఇక్కడికి వచ్చాడు.

జారింగ్ గతవారం రోజులుగా కరాచీలో పాకిస్థాన్ నాయకులతో చర్చలు జరిపాడు.

విదూనాశ్రమం వద్ద భారత ప్రభుత్వ కాశ్మీర్ వ్యవహార కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయి, ఫీల్డ్ అఫ్ హోటిలో కార్యదర్శి శ్రీ ఎం. ఆర్- వి. పేజ్, భారత దేశంలోని స్విడిష్ రాయబారి శ్రీమతి అల్వా మిర్డర్, రాష్ట్రపతి సైనిక కార్యదర్శి జారింగుకు స్వాగతమిచ్చారు

విలేఖరులు వెళ్ళి అడుగగా ఆయన ఎటువంటి ప్రకటనా చేయనిరాకరించారు.

జారింగ్ కొన్నేండ్ల క్రితం భారతదేశంలో స్విడిష్ రాయబారిగా పనిచేసిఉన్నాడు. కాబట్టి భారతీయోద్యోగులను గుర్తుబట్టి జాతరిచయాన్ని పునర్నవం కావించు కుంటూ కరచాలనం చేశాడు-

జారింగు రాష్ట్రపతి భవన్‌లో విడిదిచేశాడు- రేపాయన రాష్ట్రపతిని కలుస్తాడు-

నెహూరి కాశ్మీర్ విధానాన్ని బలపరచండి

ముస్లింలకు కాశ్మీర్ జాతీయ వాద ఫ్రంటు కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 22

"కాశ్మీర్ సమస్య విషయంలో మనప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూతో జతకలిసి పనిచేసేందుకు ముస్లింలంతా సిద్ధంగా ఉండాలి. ముస్లింలంతా ప్రధాని విధానాన్ని బలపరచాలి" అని కాశ్మీర్ జాతీయ వాదుల ఫ్రంటు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం- జాఫీం పేరొక ప్రకటనద్వారా ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.

"పాకిస్థాన్ దురాక్రమణ మూకలనుండి ఇండియాను కాపాడడానికి ముస్లిములు మరెవ్వరికీ తీసిపోరని ఋజువు పరచుచూనే తరుణ మాసన్నమయింది" అని ఆయన పేర్కొన్నాడు-

ఆలిండియా రేడియోహాయి

హైదరాబాదు కేంద్రంప్రసారంచేస్తున్న ఎన్నికల ప్రత్యేకవార్తా ప్రసారం మార్చి 23వ తేదీ శనివారంనుండి ఆపు చేయబడుతుంది- ఉదయం 6 50 గంటలకుమాత్రమే 'సువ్రభాతం' తో ఆకాశవాణి ప్రసారం ప్రారంభమవుతుంది.

కేరళలో ఎ.ఐ.సి.సి.

న్యూఢిల్లీ, మార్చి 22

మేనెలలోజరగ ఎ ఐ సి సి సెషన్ ఈసారి కేరళలోజరుగుతుందని తెలుస్తున్నది.

రేపు ఇక్కడ సమావేశమయ్యే కాంగ్రెసు కార్యవర్గం తేదీని ఇతర వివరాలను నిర్ణయిస్తుంది.

కేరళ, విదర్భ, కాశ్మీర్‌లనుండి అభ్యర్థనాలు చేరాయి- బహుశా కేరళ అభ్యర్థనాన్ని కార్యవర్గం అంగీకరించవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు, కాపిటలిస్టు దేశాలవారి మధ్య 'విరోధప్రేమ'

ఒలింపిక్ క్రీడల సందర్భంగా ఘటిల్లిన అనురాగోదంతం

ప్రేగ్, మార్చి 21

ఒలింపిక్ డిస్కస్ త్రోయింగ్ ఛాంపియన్ మిస్ ఫ్లోరిక్రోటోవా (జెక్), ఒలింపిక్ బాక్సర్ త్రోయింగ్ ఛాంపియన్ హారాల్డు కానకలీ (అమెరికా) లమధ్య యేర్పడిన ప్రేమకు--జెక్ ప్రభుత్వం అమోదం తెలిపినందున-ఫలితరూపంగా మార్చి 27 న వివాహము జరుగబోతున్నది- కమ్యూనిస్టు, కాపిటలిస్టుదేశముల మధ్య వ్యక్తుల 'విరోధ ప్రేమకు' ఇదొక నిదర్శనం.

ఫ్లోరిక్రోటోవా జెక్ అధ్యక్షుడు ఆంటోనిన్ జిపోటకీని స్వయంగా కలిసి తమ వివాహానికి అనుమతి సంపాదించుకున్నది.

ఒలింపిక్ ఆటల సందర్భముగా ఫ్లోరిక్రోటోవా, హారాల్డు కానన్ లీలు ఒక సోడా దుకాణంముందు కలిశారు, సినిమాలకు వెళ్ళారు. పిక్నిక్లు తిరిగారు, చివరకు ప్రేమలో పడ్డారు.

వివాహమయిన తరువాత ఫ్లోరిక్రోటోవా భర్తతో కాస్టన్ (అక్కడ కానకలీ హిస్టరీ మాస్టర్) వెళ్ళుతుంది. ఒలింపిక్ నియమాల ప్రకారం 1930 లో ఆమె అమెరికా తరపున పోటీ చేయవచ్చుగాని తాను జెకోస్లావేకియా తరపున పోటీచేయ నిశ్చయించుకొన్నది.

బెర్మూడా చర్చలలో అంగీకారం

మధ్య ప్రాచ్య సమస్యలపై

బెర్మూడా, మార్చి 22

అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌ల మధ్య నిన్న యిక్కడ ప్రారంభమైన చర్చలలో మధ్యప్రాచ్య సమస్యల విషయమై ఉభయులు ముఖ్యాభిప్రాయం అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది.

చర్చలు అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగినట్లు ఒక ప్రతినిధి అన్నారు- ఇరువురు అనేక అంశాలపై చర్చ కొనసాగవలసి ఉంది.

హుజూర్‌నగర్, మిర్యాల గూడా ప్రాంతాల బంజర్లు

8 వేల ఎకరాలు నాగార్జునసాగర్ ముంపు గ్రామాలవారికి కేటాయించబడ్డట్లు శ్రీ రంగారెడ్డి

హైదరాబాద్, మార్చి 22

నాగార్జున సాగర్ ప్రాజక్టు నిర్మాణము వలన రిజర్వాయర్ ప్రాంతంలో ముంపు పాలయ్యే గ్రామాలవారి పునరావాసానికై ఉంచబడిన నీటిమిత్తము వల్లగొండజిల్లాలోని మిర్యాలగూడెం, హుజూర్‌నగర్ తాలూకాలలో ప్రాజెక్టు క్రింద వచ్చే భూములను స్వాధీనపరుచుకోడం లేదా కౌలుకివ్వడం నిషేధిస్తూ 1955 జూలైలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. మిర్యాలగూడెంలో 6400 ఎకరాలు, హుజూర్‌నగర్‌లో 14 90 ఎకరాల 15 గుంటల భూమి ఉంది. ఈ రెండు తాలూకాలలో స్వాధీనంలోకి తేలేదని భూమి క్రమంగా 858 ఎకరాల 28 గుంటలకు, 7403 ఎకరాల 13 గుంటలకు తగ్గినది.

రాష్ట్రరెవెన్యూమంత్రి శ్రీ కె విరంగారెడ్డిగారు యీవేళ శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా ఈవైవిధ్యాన్ని వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఒకప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వ శాఖలకు ప్రణాళిక పనులకు వాడబడక లేనందు వెబ్పారు.

ఆంధ్రప్రాంతంలో భూసంస్కరణలు తదనంతర చర్యలు గైకొనే విషయం ప్రభుత్వాలోచనలోఉందని అర్థికమంత్రి శ్రీ వెంకటప్పగారు వి. గోపాలకృష్ణయ్య, జి. నాగిరెడ్డి గారలకు తెలిపారు.

శ్రీ పి సున్నయ్యకు సమాధానమిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ కె విజయరామారావుగారు శ్రీకాకుళం జిల్లాలోని నీలాసాగరం డాం పూర్తయినదనీ, వచ్చే ఇరిగేషన్ సీజన్‌నుండి దానివలన 4017 ఎకరాలు లాభం పొందగలవనీ అన్నారు.

ఆంధ్రదేశంలో 30 సహకార వ్యవసాయసంఘాలు (తెలంగాణం), 27 భూమి కౌలైజేషన్ సొసైటీలు (కౌలుతగ్గరిపై ఆంధ్రలో) ఏర్పాటై నిర్వహింపబడుతున్నట్లు సహకార శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు తెలిపారు-

విద్యామంత్రి శ్రీ ఎన్. టి. పి. పట్టాభిరామారావుగారు ఒకప్రశ్నకు జవాబుగా గుణపల గ్రామంలోని ఆర్-పి-ఎం. ట్రేనింగ్ స్కూలు విద్యార్థి జాతీయగీతాన్ని అక్షేపణ కరంగా పాడినందుకు రెండుదినాలు సస్పెండు చేయబడినాడని అన్నారు.

తాత్కాలిక అధికారుల పై చర్య అవసరమని భావింపబడలేదు. రాజభవన్‌గా మార్చబడిన మామిడిపల్లికు యేమీ మార్పులు జరుపబడలేదని గృహనిర్మాణ శాఖ మంత్రిగా శ్రీ ఎం. నరసింగరావుగారు తెలిపారు-

కర్షకులకు రక్షాలకు తగ్గినాలన్న విధానంప్రకారం కొత్తగా రక్షాలాలకు లైసెన్సులుఇవ్వవద్దనికేంద్రం వలనో ఇచ్చినట్లు హోంమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు వివరించారు-

ఒకప్రశ్నకు జవాబుగా వైద్య శాఖామంత్రి శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్ కర్నూలులో జూలై 1 నుండి 102 లక్షల స్థిరఖర్చు, 18 లక్షల వార్షిక ఖర్చుతో వైద్యకళాశాల ప్రారంభం అవుతున్నట్లు చెప్పారు.

ప్రమాణ స్వీకారం

మొత్తం భారత దేశంలో శాసన సభకు ఎన్నుకోబడిన మొట్టమొదటి గిరిజన మహిళ శ్రీమతి వాణీ రామారావు ఈవేళ రాష్ట్ర శాసనసభలో ప్రమాణస్వీకారం చేశారు. ఆమె భద్రాచలం నియోజకవర్గం నీలుకు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకోబడిన విషయం పాఠకులెరిగిందే.

ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డిఅభ్యర్థన

కాటన్ మార్కెట్ జూదం

ప్రభుత్వ దేశాలనుగూర్చి హోంమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 22

రాష్ట్రంలో కొన్నిచోట్ల కాటన్ మార్కెట్ జూదం అడ జరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని అందరు డి-ఎస్-పి- లకు, హైదరాబాద్ పోలీసు కమీషనర్‌కు దాని జూదానికి సంబంధించిన నేరస్తులపై తీవ్రంగా చట్టబద్ధమైన చర్య తీసుకోవలసిందని ఆదేశించే 'ఉన్నాము నీ ఎదా నేళ శాసనసభలో హోంమంత్రి శ్రీ బి- గోపాలరెడ్డి శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

కాటన్ మార్కెట్ జూదం కేసులు 1955 లో 365 వరకు, 1956 లో 867 వరకు చట్టబద్ధాయని ఆయన సమాచారమిచ్చారు.

నీరానుండి పంచదార తయ్యారీ

ఉయ్యూరు ఫ్యాక్టరీలో ప్రయోగమందున్న స్కీము వివరాలు

హైదరాబాదు, మార్చి 22

నీరానుండి పంచదార తయారు చేయడంలో శ్రీ వెంకటయ్య అనువారు కావిస్తున్న పరిశోధన 1957 ఏప్రిల్‌లో ముగిసిన అనంతరం ఫలితం వెల్లడవుతుందని ఆయన నీరాను గడిచిన డిసెంబర్ నుండి ఉయ్యూరులోని కె సి- పి సుగర్ ఫ్యాక్టరీలో ప్రయోగించి చూడబడుతున్నదని ఎక్సయిజుమంత్రి శ్రీ ఎం- నరసింగరావుగారు నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సందర్భంగా చెప్పారు.

ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలు ఇవి: మొత్తం నీరాపట్టయి స్కీము కలెక్టరు అనుమాయిషీలో నిర్వహింపబడుతుంది. ఈ పూర్తిలో ఫ్యాక్టరీవారు ఎన్నుకొన్న గీత కనివారికి మాత్రమే లైసెన్సు ఇవ్వబడుతుంది- 1953 డిసెంబర్ నుండి 1957 ఏప్రిల్ వరకుతీసిన నీరాఅంతా నత్రియంగా ఫ్యాక్టరీకి చేర్చబడే విధ్యాయంలో ప్రత్యేక బందోబస్తు, రికార్డు ఇన్సుపెక్టర్ల అజమాయిషీఏర్పాటయ్యాయి. ఈ తయ్యారీ విధానంలో వివిధ స్థానాలందు వివరాలను సేకరించు కొనుటకు పరిశీలకుడు శాఖ అధికారి ఒకరు ఫ్యాక్టరీలోనే ఉండి తమకార్యం నెరవేరుస్తారు.

హంగరీ పట్ల అమెరికా వైఖరి

ప్రధాని కాదర్ విమర్శ

మాస్కో, మార్చి 22

హంగరీ పట్ల విముఖ భావాన్ని కల్గిఉన్నందుకు అమెరికాను హంగరీ ప్రధాని జానోస్ కాదర్ గత రాత్రి యిక్కడే విమర్శించారు-

ప్రస్తుతం యిక్కడ గల కాదర్ గౌరవార్థం యిక్కడి విందు ఏర్పాటు చేయబడిన విందుకు అన్నిదేశాల రాయబారులూ హాజరైనారు-

గవర్నర్ ప్రసంగాభినందన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, మార్చి 22

"జనరల్ ఎన్నికలు, అప్పటి ప్రచారోద్యోగాలూ మున్నగునవన్నీ ముగిశాయి. ఇప్పుడు శాసనసభ్యులంతా కలిసి దేశాభ్యుదయానికి పాటుపడవలసినతరుణం ఏర్పడింది. ఎన్నికల ఫలితాలవల్ల లభించిన జయాపజయాలను ఉత్సాహముతో స్వీకరించి ఆరోపణలు ప్రత్యారోపణలు కట్టిపెట్టాలని కోరుతున్నాను. ప్రజాభ్యుదయ సాధనాకాంక్షిలో ప్రభుత్వానికి చేయూతగా పనిచేయండని ప్రతిపక్షాల సభ్యార్థిస్తున్నాను" అని నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గవర్నర్ ప్రసంగాభినందన తీర్మానంపై చర్చకు జవాబిస్తూ శాసనసభలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఇ- అయ్యపురెడ్డి ప్రతిపాదించిన గవర్నర్ ప్రసంగాభినందన తీర్మానం రెండు దినాల చర్చ అంతరం నేడు రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించబడింది.

చర్చ సందర్భంగా ఆహార ధాన్యాల ధరలు, ఎన్నికల తతంగాలు ప్రధానాంశాలుగా విమర్శించబడ్డాయి.

ధాన్యాల ధరలు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తన జవాబు ప్రసంగంలో ధాన్యాల ధరల పెరుగుదలకు కారణం ఢిల్లీలో జాతీయాభివృద్ధి కౌన్సిల్ తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ ప్రభుత్వంకూడా సాధ్యమైనంతగా ధరల తగ్గింపుకు ప్రయత్నిస్తున్నదనీ, యీ సమస్యకు ప్రాధాన్యం యివ్వడం జరుగుతున్నదనీ త్వరలోనే సమస్య తరిస్తుందనీ, కాదు కూడదని పట్టబట్టి వాదించేట్లయితే సూర్యాస్తమయం కంటోర్సు విధించబడుతుందని పేర్కొన్నారనీ తెలియజరిచారు.

"రాజకీయ ఖైదీలు"

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి- సుందరయ్య జైళ్ళలో ప్రస్తుతమున్న 50 మంది "రాజకీయ ఖైదీలను" విడుదల చేయాలని అభ్యర్థించారు- వారు తెలంగాణా పోరాటంలో వివిధ నేరాలకు శిక్షలనుభవిస్తున్నవారన్నమాట- ఈ అభ్యర్థనకు జవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి 'ఖూనీలు, దోపిళ్ళు, మున్నగు నేరాలకు శిక్షలనుభవిస్తున్న వారి కేసులను పునఃపరిశీలించడానికి ప్రభుత్వం అంగీకరించ గలదుగాని వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించడానికి ఒప్పుకోజాలదు' అన్నారు- ఏమైనా ఆలోచించుకుంటాం అని వాగ్దానాలలో చెప్పారు-

తిరిగి అసెంబ్లీ రేపు సాయంత్రం 2 30 లకు సమావేశమౌతుంది.

వద్దన్నదన్న ఆరోపణ అసత్యమని ఆయన పేర్కొన్నారు- డబ్బు ఇస్తామన్నట్లుగా ప్రాజెక్టు ఎక్కడకట్టాలో తేల్చబడలేదు- ఆకర్షణభర్షణలమధ్య కేంద్రంధనాన్ని ఇస్తామన్న వాగ్దానాన్ని అవమానించుకుంటాం అయిన ఇదంతా పెద్దప్రాజెక్టులు రెండిటికేసారి చేట్టాలంటే ఎన్నో విషయాలు ఆలోచించాలని అన్నారు.

గవర్నర్ ప్రసంగాభినందన తీర్మానంపై చర్చల్లో యీవేళ శ్రీ పి- కాయ్యా (కాం) పడగండ్లవానపల్లి పట్టపగిన తిరుపూరు తాలూకాలనుపోయి తమదాలను అభ్యర్థించారు- శ్రీ ఎ- కెంగ్రబాయి రావు (కమ్యూ) శ్రీ ఎం- సత్యనారాయణరాజు (సోష) గార్లు గవర్నర్ ప్రసంగాంశాలలో యేకీభవించలేదు- శ్రీరంగనాథ మొదలియార్ (నేమలిట్టు) ఎక్ జి-ఓంకు అధిక సహాయాన్ని అభ్యర్థించారు- శ్రీ జి-వి-సుబ్బారెడ్డి (నేమ) రాయలసీమకు సహాయం జరగాలన్నారు- శ్రీమతి మూసూరూ బేగం (కాం), శ్రీయుతులు పి- కోటయ్య (కాం), పద్మావద్దానకా[స్వ], వి-హనుమయ్య [కాం], ఎ. కాపిసిను [కాం], వి-గోపాలకృష్ణయ్య [స్వ], పి.కోదండరామయ్య[కాం],నాగిరెడ్డి[కమ్యూ], తదితరులు కూడా చర్చలో పాల్గొన్నారు.

తిరిగి అసెంబ్లీ రేపు సాయంత్రం 2 30 లకు సమావేశమౌతుంది.

క్రమంగా ఉద్యోగులందరికీ జీతాల హెచ్చింపు

కాని ఇది ఒక్కసారి అయ్యే పనికాదని శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, మార్చి 22

"ప్రభుత్వోద్యోగుల్లో అన్ని రకాలవారి జీతాలూ పెంచాలనే ప్రభుత్వం భావిస్తున్నది. ఇదంతా ఒక్కసారి లో జరిగేపనికాదు' క్రమంగా జరుగుతుంది. "అని యీవేళ రాష్ట్ర శాసనసభలో తన్నుకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తక్కువ జీతాలవారికి రు. 6 లు సహాయాన్ని ప్రకటించడంవల్లనే యిప్పుడు 70 లక్షలలోటు భర్తీ చేసుకోవలసిన అవశ్యకత ఏర్పడుతున్నదంటూ ముఖ్యమంత్రి అందరికీ సహాయం జరగాలంటే ఒక్కసారి అయ్యేపని కాదనీ ప్రభుత్వం వెనకచేసినా విమర్శించడమే ప్రతిపక్షాలతనగా పెట్టుకుంటే చెప్పేదేమీ ఉండదనీ ప్రస్తుతపు కరవుపరిస్థితి హెచ్చింపు కైనా ప్రభుత్వ ఉద్దేశాన్ని అభినందించడం పోయి విమర్శించడం తగదనీ పేర్కొన్నారు.

ముగ్గురు కేంద్ర మంత్రుల ఎన్నిక

ఎ. పి. జైన్, రాజబహదూర్ త్యాగిలు

న్యూఢిల్లీ, మార్చి 22

కేంద్ర ప్రభుత్వ ఆహార మంత్రి శ్రీ ఎ- పి- జైన్ సహకారమంత్రి (యు- పి-) నియోజక వర్గంనుండీ, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజ అహమ్మద్ కిదాయ్ (రాజస్థాన్) నియోజక వర్గం నుండీ లోకసభకు ఎన్నుకోబడ్డారు- రక్షణ వ్యవస్థల మంత్రి శ్రీయుత వీర్ త్యాగి దెహ్రాడూన్ నియోజక వర్గంనుండి లోక సభకు ఎన్నుకోబడినారు-

పశ్చిమ బెంగాల్‌లో కూడ కాంగ్రెస్ మెజార్టీ

అయితే ముందుపటికన్న తీవ్రమైన ప్రతిపక్షం ఏర్పడినట్లే

న్యూఢిల్లీ, మార్చి 22

నేటితో మిగిలిఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోకూడా కాంగ్రెసుకు ప్రభుత్వ నిర్వహణకు అవసరమైన మెజార్టీ లభించింది. కాగా కేరళ, ఒరిస్సాల్లోతప్ప అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ తిరిగి అధికారానికి వచ్చినట్లే.

పశ్చిమ బెంగాల్‌లో అయిదు ప్రతిపక్షాలూ కలిసి కాంగ్రెసును ఓడించాలని కడవిశాల ప్రణాళికలు రచించినప్పటికీ కాంగ్రెస్ అధికారానికి రాగలిగింది. అయినా ప్రస్తుత శాసన సభలో ఉన్న ప్రతిపక్షంకన్న బలమైన ప్రతిపక్షాన్ని యీ సారి పశ్చిమ బెంగాల్‌లో ఎదుర్కోవలసి వస్తుంది. ఇక్కడ యీసారు ఎన్నికల్లో విశేష మేమంటే హిందూ మహాసభ, జనసంఘములు నామరూపాలు లేకుండా ఓడాయి.

ఇప్పటికి వెల్లడైన ఫలితాల ప్రకారం మ. బెంగాల్‌లో కాంగ్రెసుకు 135 సీట్లు, ప్రతిపక్షానికు 94 సీట్లు లభించాయి. ఇంకా 23 సీట్ల ఫలితాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీలో 28 సీట్ల బలంగల కమ్యూనిస్టుపార్టీ యిప్పటికి యీసారి 42 సీట్లు పొందింది.

ఇక మొత్తం దేశంమీద అన్ని రాష్ట్రాలకూ కలిపి లెక్కచూసుకుంటే 80 అసెంబ్లీ ఫలితాలు మాత్రమే వెల్లడి కావలసి ఉన్నాయి.

ఆంధ్ర ప్రదేశ ఆయుర్వేద మహా మండలి కార్యవర్గం

విజయవాడ, మార్చి 23

ఈ నెల 24 వ తేదీన హైదరాబాదు లింగంపల్లిలో గల మండలి కార్యాలయమునందు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి కార్యవర్గ సమావేశము జరుగును. సభ్యులందరు హాజరు కావలసినదని మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ సూర్యా విజ్ఞప్తి చేస్తున్నారు.

భారతీయులకు అమెరికాలో శిక్షణ

ఉక్కు యంత్రాగారాలలో 900 మందికి

న్యూఢిల్లీ, మార్చి 22

అమెరికాలో ఇనుము ఉక్కు, సంబంధ శాస్త్రంలో 900-1,000 మంది భారతీయ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వటానికి గాను ఇండియా ప్రభుత్వం, ఫోర్డు ధర్మసంస్థ, అమెరికా ఉక్కు పరిశ్రమలవారు కలిసి ఒక ఒప్పందం చేసుకొన్నారు. ఇండియా ప్రభుత్వం ఈ ఇంజనీర్ల ప్రయాణపు ఖర్చులు భరిస్తుంది. ఫోర్డు ధర్మసంస్థ వారికి అక్కడ అయ్యేభత్య ఖర్చులు పెట్టుకుంటుంది. అమెరికా ఉక్కుపరిశ్రమ వీరికి శిక్షణ వసతులు ఏర్పాటు చేస్తుంది.

వ. పాకిస్తాన్‌లో ప్రెసిడెంట్ పాలన

ఇకమీదాంతరం లేదని ప్రధాని సుహ్రావర్దీ

కరాచీ, మార్చి 22

పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ హెచ్-ఎస్ సుహ్రావర్దీ నిన్న రాత్రి యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ బడ్జెటును ఆమోదింపవలసి ఉన్న ఈ సమయంలో పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రెసిడెంట్ పాలనకన్న గత్యంతరం లేదన్నారు.

పశ్చిమరాష్ట్ర సమితి అధ్యక్షుడు శ్రీ డాక్టర్ ఖాన్ గౌరవార్థం విందు ఏర్పాటు చేయబడిన విందులో మాట్లాడుతున్న శ్రీ సుహ్రావర్దీ 25వ తేదీన తాను ఢాకాకు వెళ్ళి 27వ తేదిగి కరాచీకి వస్తానని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సెషన్ శనివారంనాడుకూడా జరగనున్నది- కాబట్టి పెన్షన్లమీద శనివారంనాడు కూడా స్పెషలు రిజిస్టర్ కార్యాలయాలు, ఆయా శాఖల అధిపతుల కార్యాలయాలు పని చేస్తాయని ప్రకటించబడింది.

హైదరాబాద్ పీలువు



కవిరాజ్ పండిట్ దుర్గాప్రసాద్ శర్మ వైద్య శాస్త్రపతి ప్రఖ్యాత నవరత్న కల్ప కనిపెట్టినవారు.

హైదరాబాద్ నందు ప్రతినెల 27 వ తేదీన కాక్‌టుహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్,

ఫోన్: 5591. సంప్రదించవచ్చును సంప్రదించు వేళలు: ఉ॥ 9-0 గం॥ నుండి 12-30 వరకు మ॥ 4-0 గం॥ నుండి 7-30 గం॥ వరకు బారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి

రవలు, రత్నములు, ముత్యములు, వజ్రము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా- నవరత్నములతో తయారు చేయబడినది

తీర్ఘవ్యాధుల నిర్మూలనకు వరములు బలహీనత, మలబద్ధము, అతిమూత్రవ్యాధి, మధుమేహము, నెత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, కాలేయం, పోషకాన్ను-

మొదలగు సమస్త వ్యాధులకు అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే విశ్వాసభరితమైన అన్ని క్యాంపులు అడ్రసులకు, ఉచిత లిటరేచరుకు వ్రాయండి-

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

మదినదర్‌బార్ అగర్‌బత్తి

రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

సూర్యోదయ సం॥ ఫాల్గుణ బ॥ అష్టమి
రా. 11-28 మూల రా. 7-4
సా. వ 5-20 మొ॥ 7-4 వరకు,
తె. వ. 5 40 నుంచి
శీతలాష్టమి

గ్రామదానం-సమాజం

(6)

గ్రామదానం జరిగిన తావుక క్షత్రియ వర్ణ ధర్మం అందరికీ అవసరము. ప్రతి ప్రభుత్వానికి అస్త్ర బలము వుంటుంది. ప్రపంచమంతా దీని వలన నిర్వీర్య మవుతుంది. లోకము భయకంపితమై పోతుంది. క్షత్రియ లక్షణము నిర్భయంగా వుండడం. దానికయి దమము అవసరం. తనపై తాను వుంచుకునే అంకుశం యిది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 మార్చి 23

శనివారము

మన బజెటులు

(2)

నిన్నటి సంపాదకీయములో రైల్వే బజెటులోని మిగులు మరియు రైల్వేల అభివృద్ధివిగూర్చి ప్రస్తావించియున్నాము. మూడవ తరగతి ప్రయాణీకుల సౌకర్యాలను గూర్చి తీవ్రమైన అసంతృప్తి కలదు. ఈ అసంతృప్తి నివారించి, కావలసిన నదుపాయాలను చేయుటకొరకు రెండవ ప్రణాళిక కాలమున శ్రద్ధ తీసుకొనవలసి యున్నది. ఆంధ్రప్రదేశ్‌లో విశేషించి ఆంధ్రప్రదేశ్ యేర్పాటు తరువాత కొన్ని క్రొత్త రైల్వే మార్గాల ఆవశ్యకత అత్యవసరముగా కలదు. విశాఖపట్నమునుండి, వరంగల్, ఖాజీపేటల మీదుగా హైద్రాబాదు నగరానికి ఒక క్రొత్త రైల్వేమార్గము యొక్క అవసరము కలదు. మా చెర్ల మరియు నాగార్జున ప్రాజెక్టు మీదనుండి హైద్రాబాదుకు మరొక రైల్వే మార్గము కావలసి యున్నది. ఈ అవశ్యకతలు సాధ్యమైనంత త్వరగా తీర్చబడగలవని ఆశించుచున్నాము.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రవేశపెట్టిన కేంద్ర బజెటులో క్రొత్త పన్నులు ప్రస్తుతానికి యేమియును లేకపోయినప్పటికిని, సూచింపబడిన లోటును గమనించినప్పుడు మే నెలలో ప్రవేశపెట్టబడనున్న బజెటులో క్రొత్త పన్నులు అనివార్యము విధింపబడగలవను అభిప్రాయం కలుగుచున్నది. ఈ సంవత్సరం పరిస్థితుల దృష్ట్యా రక్షణశాఖ మీద వ్యయము యొక్క వేయబడినది. నేటి పరిస్థితిని గమనించినప్పుడు, రక్షణ శాఖ మీది యీ వ్యయము అనివార్యమని చెప్పక తప్పదు. అభివృద్ధి ప్రణాళికలమీద కూడ వ్యయము అనివార్యమయినది. అందుచేత ఒక వేళ క్రొత్త పన్నులు దేశ అవసరాలకొరకు విధింపవలసి వచ్చినచో ఆ పన్నుల బరువు మోయగల వారిమీదనే పడునట్లు చూడవలసిన ఆవశ్యకత కలదు. ప్రజాసామాన్యము ముఖ్యముగా మధ్యతరగతి ప్రజలు ప్రత్యక్ష మరియు పరోక్షమయిన పన్నుల బరువు చేత బాధపడుచున్నారు. దేశములో అభివృద్ధి ప్రణాళికల కొరకు పన్నులు చెల్లించగల ధనవంతులమీదనే యీ పన్నుభారము యొక్కువగా పడునట్లు క్రొత్త పన్నుల విధింపు జరుగవలెను. కేంద్ర ఆర్థిక శాఖ యీ విషయమును గమనించవలసి యున్నది.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గడచిన సంవత్సరము తగినంత అభివృద్ధి జరుగలేదు. అందుచేత ఆహార ధాన్యాల ఉత్పత్తి మరియు వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి యితోధికముగా అభివృద్ధి యగునట్లు చూడవలసియున్నది. ఈ అభివృద్ధి వలన పట్టణ వాసులను ఆందోళన పరచుచున్న ధరల పెరుగుదల కొంత అరికట్ట బడగలదు పరిశ్రమలఅభివృద్ధిలో పాటు వ్యవసాయ అభివృద్ధి కూడ అతి ముఖ్యమయినది, నిజానికి యొక్కువ ముఖ్యమయినదని చెప్పినను అతిశయోక్తి కాజాలదు. విదేశాలనుండి దిగుమతులు తగ్గింపు మరియు స్వదేశమునుండి ఎగుమతుల హెచ్చింపు కూడ యొక్కువ చేయవలసి యున్నది. ఇందువలన మనకు కావలసిన విదేశనాణెముల సంపాదన సాధ్యము కాగలదు. కేంద్ర ఆర్థికమంత్రిగారు యీ విషయమయి ప్రస్తావించియున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ బజెటులో కూడ ప్రస్తుతానికి క్రొత్త పన్నులు యేమియును లేవు. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కళా వేంకట రావుగారు తమ బజెటు ప్రసంగములో కేంద్రమునుండి యొక్కువ ఆర్థిక సహకారము యొక్క ఆవశ్యకతను వెల్లడి చేసినారు. ఆర్థికమంత్రి శ్రీ వేంకటరావు గారి కృషివలన యీ అధిక సహకారము లభ్యము కాగలదని ఆశించుచున్నాము.

నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు అనగా నూరు రూపాయలకు తక్కువ వేతనము గల ఉద్యోగులకు ఆంధ్ర ప్రదేశ్ బజెటులో కొంత కరువుబత్తెము యిచ్చుటకు నిర్ణయింపబడినది. కాని యీ కరువుబత్తెము చాల తక్కువయను విమర్శ చేయబడుచున్నది. అయితే ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పరిశీలించినప్పుడు తత్క్షణమే యింత కన్న యొక్కువ కరువుబత్తెము నిచ్చుట సాధ్యము కాకపోవచ్చును. ఈ విషయము నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల పక్షాన చేయబడు విజ్ఞప్తిని వాస్తవిక దృక్పథంలో సాధ్యమయినంత యొక్కువ సానుభూతితో, ఆర్థికమంత్రి గారు పరిశీలించ గలరని ఆశించుచున్నాము.

మేము బహు పర్యాయములు ఉద్ఘాటించిన రీతిగా, తెలంగాణము లో ప్రజలు రెండు మండల సంవత్సరాల నిరంతర పరిపాలనక్రింద పన్నుల భారములో నలిగిపోయినారు. ఈనాడు ఆంధ్ర జిల్లాల రైతుతో పోల్చినప్పుడు తెలంగాణా రైతు యొక్కువ పన్నులు చెల్లించుచున్నాడు. ఆర్థికముగా తెలంగాణ రైతు పరిస్థితి చాల అసంతృప్తి కరముగా నున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ సత్యమును గమనించవలెనని కోరుచున్నాము. తెలంగాణ అభివృద్ధికి యీయబడిన రక్షణలు, హామీలు అక్షరాల పాటింపబడగలవని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పక్షాన ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకట రావుగారు తమ ప్రసంగములో ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటన గమనించదగి యున్నది.

ప్రస్తుత బజెటు ఆంధ్ర-తెలంగాణాల యేకీకరణ తరువాత ప్రవేశ పెట్టబడుచున్న మొదటి బజెటు. ఈ బజెటును సిద్ధముచేయుటలోగల చిక్కులు, ఆంధ్ర- తెలంగాణ ప్రాంతాలలోని భిన్నమైన ఆర్థికవిధానాలు, మొదలైన ప్రతిబంధకాలు గమనించినప్పుడు, నాలుగు నెలల స్వల్పకాల వ్యవధిలో జరిగినపని ప్రశంసనీయముగా నున్నదని చెప్పక తప్పదు. మంచి పరిపాలనానుభవము గలిగిన మేధావులగు శ్రీ కళా వేంకటరావుగారు, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికవ్యవస్థను సమర్థవంతముగా నిర్వహించగల దక్షులను సంగతి అందరికి తెలిసినదే. వారి యాధ్వర్యమున ఆంధ్ర ప్రదేశ్ లో సామ్యవాద సమాజ స్థాపనకు అనుగుణముగా సమస్త జనులకు అభ్యుదయము కలుగునట్లుగా రాష్ట్ర ఆర్థిక విధానము నువ్యవస్థితము కాగలదని ఆశించుచున్నాము.

జనరల్ ఎన్నికల సమీక్ష

11 రాష్ట్రాలలో తిరిగి కాంగ్రెసుకు మెజార్టీ

తరువాతిస్థానం ప్రజాసోషలిస్టు పార్టీది: ఒరిస్సాలో మళ్ళీ జనరల్ ఎన్నికలు తప్పవా?

న్యూఢిల్లీ, మార్చి 21

ఈవారాంతంలో యిక్కడ జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో జనరల్ ఎన్నికల ఫలితాలు సమీక్షించబడి, కొత్త రాష్ట్రాలలో మంత్రి వర్గాల నిర్మాణం విషయమై నిర్ణయాలు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి పదవులకు అభ్యర్థుల నిర్ణయం జరుగును.

మళ్ళీ బిడేండ్లపాటు డా॥ రాజేంద్రప్రసాద్) డా॥ రాధాకృష్ణన్‌గారలే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులుగా ఉంటారని భావించబడుతున్నది.

మొత్తం 13 రాష్ట్రాలకు 11 రాష్ట్రాలలో కాంగ్రెసుకు పరిపూర్ణ మెజార్టీ లభించినది- మొత్తం 2,700 సీట్లలో కాంగ్రెసు 64 శాతము, ప్రజాసోషలిస్టుపార్టీ 7.5 శాతము, కమ్యూనిస్టులు 6 శాతము, జనసంఘం 2 శాతము తక్కువగనున్నారు. ఇదివరకూ ఎన్నికల కమీషన్ గుర్తించిన అఖిల భారత పార్టీలు ఇప్పటికి ఓట్లు లెక్కించబడిన 974 లక్షల ఓట్లలో 444 లక్షల ఓట్లు కాంగ్రెసుకు 95 లక్షలు ప్రజాసోషలిస్టులకు 74 లక్షలు కమ్యూనిస్టులకు 40 లక్షలు జనసంఘానికి లభించినవి- స్వతంత్రులు, యితర పార్టీలకు 323 లక్షల ఓట్లు లభించినవి- ఇది గత ఎన్నికలలో కంటె 25 శాతం ఎక్కువ

ప్రజా సోషలిస్టు పార్టీ

ప్రజా సోషలిస్టు పార్టీ అంతర్గత వివాదాలు లేకుండా సరియైనవారు నాయకత్వాన్ని కలిగిఉంటే మరిన్ని స్థానాలు గెలుచుకొని ఉండేవని అన్ని వర్గాలూ అభిప్రాయ పడుతున్నవి- అయినా వారికి యిప్పటికే కమ్యూనిస్టులకంటె ఎక్కువ ఓట్లు వచ్చినవి- యు-పి- బీహార్, బొంబాయిలలో వారికి ఎక్కువ స్థానాలు వచ్చినవి- ఆచార్యకృపలానీ, అశోక మెహతా, జయప్రకాశ్ నారాయణ వంటి ప్రముఖులుగల పార్టీ యిక మీదట మరింత వాస్తవిక దృక్పథంతో వ్యవహరిస్తే మరింతగా బలపడగలదనడంలో సందేహం లేదు- ఇది ఒక్కటే దేశమంతటాగల ప్రతిపక్షం-

కేరళ, బెంగాల్ లలో కమ్యూనిస్టు విజయాలు

కమ్యూనిస్టులు కేరళ, బెంగాల్ లలో తమ శక్తిని కేంద్రీకరించారు- ఈరాష్ట్రాలలో వారికి చెప్పుకోదగ్గ స్థానాలు లభించినా కెలంగాణాలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నారు- దీనినిబట్టి ఆంధ్ర ప్రదేశ్ నుండి తిరోగమించి కేరళ, బెంగాల్ లలో తమదృష్టిని వారు కేంద్రీకరించారని చెప్పవచ్చు-

ఒరిస్సాలో పరిషత్తు

ఒరిస్సాలో మాజీ పాలకుల పార్టీ అయిన గణతంత్ర పరిషత్తు విజయాలు గణనీయమైనవి- కేరళలో వలె యిక్కడ కూడ సుస్థిర ప్రభుత్వం ఏర్పడే అవకాశం లేదు- బహుశా మరోసారి జనరల్ ఎన్నికలు జరగవచ్చు-

మత సంస్థల పరాజయం

జనసంఘం, హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్తువంటి మత సంస్థలు చాలవరకూ పతనమైనవి- అధ్యక్షుల్లాం జాయకులంతకూ ఓడిపోయారు. సిక్కులు కాంగ్రెసులో చేరిపోయారు. ముస్లింలీగ్ ఒక్క మలబార్‌లో నే ఉంది.

మంత్రుల ఓటమి

కేంద్రకార్మికమంత్రి శ్రీఖండూభాయ్‌దేశాయ్, న్యాయ వ్యవహారాల మంత్రి మహావీర్ గోయంకా ఓడిపోయారు. పంజాబ్ మంత్రులు, ఢిల్లీ బొంబాయి బెంగాల్, బీహార్, యు-పి- మంత్రులు కొందరు పరాజయం పొందారు- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుండి మంత్రులందరూ ఎన్నికయినారు-

స్వతంత్రులు

స్వతంత్రులు, చిల్లర పార్టీలఅభ్యర్థులు ఈ ఎన్నికలలోకూడ ఎక్కువగానే పోటీచేశారు- మొత్తం ఓట్లలో 36 శాతం, సీట్లలో 20 శాతం వారికి లభించినవి-

కమ్యూనిస్టులు గాని, మత సంస్థలు గాని, కాంగ్రెసు గాని ఓటర్ల పరిపూర్ణంగా బలపర్చక పోవడాన్ని బట్టి నరియైన నాయకత్వం, కార్యక్రమం గల ఒక అఖిలభారత పార్టీ అధికారానికి వచ్చే అవకాశమున్నట్లు ద్యోతకమవుతుంది-

మత తత్వాలు

దేశంలో మత, మత తత్వాలు తక్కువలు చెప్పు పోగొట్టుకుంటున్నట్లు కాంగ్రెసు వర్కింగ్ కమిటీసభ్యులు చాల ఆందోళన చెందకున్నారు- ఈపరిస్థితి కొనసాగితే ప్రమాదకరమని భావించబడుతున్నది-

లోహియా సోషలిస్టు పార్టీ

ప్రజా సోషలిస్టు పార్టీలో తన నాయకత్వం సాధ్యంకాదని తెలుసుకొని విడిపోయి వేరే పార్టీని స్థాపించుకొన్న డా॥ రామమనోహర్ లోహియా పార్టీ పరిస్థితి శోచనీయంగా ఉంది- పార్టీ స్థాపకుడే ఘోర పరాజయానికి గురి అయినాడు- ఈ లోహియా పార్టీ వివిధ రాష్ట్రాలలో సంపాదించిన సీట్ల సంఖ్య, వారికి లభించిన ఓట్లు బహు స్వల్పం- కాంగ్రెస్ రాష్ట్రాలలో అసలు ఈ పార్టీయేలేదు-

ఎన్నికల ఫలితాల సమీక్ష

మార్చి 30వ తేదీనుండి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు- ఎన్- ఢేబర్ అధ్యక్షతలో ఢిల్లీలో ప్రారంభమయ్యే 13 రోజుల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశంలో జనరల్ ఎన్నికల ఫలితాలు సమీక్షించబడును

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం

భారత ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 6 నుండి 8 వరకూ బొంబాయిలో సమావేశమై ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం విరమించ బడదు

అది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని నెహ్రూ ఉద్ఘాటన

నాగార్జున కొండపట్టణం రక్షించ బడాలని ప్రయివేటు సభ్యుని వాదం

న్యూఢిల్లీ, మార్చి 22

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్‌లోని అనేకమంది ప్రజలకు ప్రయోజనాన్ని చేకూర్చగలదు గనుక ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం నిలిపివేయలేదని భారత ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఆ డాం నిర్మించబడితే నాగార్జునకొండ మునిగి పోయి కొండపట్టణం రక్షించబడాలని కోరే ప్రయత్నం సభ్యుని తీర్మానంపై జరిగిన చర్చలో పోర్యం కల్పించుకొన్న ప్రధాని నెహ్రూ ఆ ప్రాజెక్టు ప్రారంభించేటప్పుడు పట్టణాన్ని సంరక్షించే విషయం పరిశీలనకు వచ్చిందనీ, అప్పుడు ఇంజనీర్లు, పురాతత్వ పరిశోధనా శాఖలో ఈ అంశాన్ని చర్చించిన తరువాత డాం నిర్మాణం కొనసాగవలసిందేనని ప్రభుత్వం నిర్ణయించిందనీ అన్నారు. కొన్ని ప్రాచీన శిల్పాలు శిథిలావస్థలో ఉన్నందున అవి దేశం రక్షించబడక లేదనికూడ కనుగొనబడింది.

కాగా పురాతత్వ పరిశోధనా ప్రాముఖ్యతగల ప్రత్యేక వస్తువులన్నిటి నుండి వచ్చిందనీ అన్నారు. కొన్ని ప్రాచీన శిల్పాలు శిథిలావస్థలో ఉన్నందున అవి దేశం రక్షించబడక లేదనికూడ కనుగొనబడింది.

కాగా నాగార్జునకొండ పట్టణ రక్షణ ప్రశ్నను పరిశీలించడానికి కమిటీని నియమించాలనే ప్రతిపాదనను శ్రీ నెహ్రూ వ్యతిరేకించారు- అక్కడ డాం నిర్మాణంలో ముందుకు పోవాలని ఇంజనీర్లు చెబుతున్నారు కనుక కమిటీ ఏమి చేయగలదని నెహ్రూ ప్రశ్నించారు-

పార్లమెంటు సభ్యులు నాగార్జునసాగర్ ప్రదేశాన్ని సందర్శించి ప్రభుత్వానికి సూచనలు చేయవలసిందిగా శ్రీ నెహ్రూ ఆహ్వానించారు- పురాతత్వ పరిశోధనా శాఖకు సహాయపడడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అధ్యక్షతలో నియమించబడే బోర్డింగ్ కమిటీలో ఒక లోకసభ సభ్యుని, ఒక రాజ్యసభ సభ్యుని చేర్చడానికి శ్రీ నెహ్రూ అంగీకరించారు-

---

అల్జీరిస్, మార్చి 22

ఫ్రెంచి సెక్యూరిటీ పోలీసులు నిన్న అల్జీరియా జాతీయవాయకుడు బేని అర్చిని అరెస్టు చేశారు- మొదాంగిలీయా యుద్ధ్యా అనే ఫ్రెంచి మహిళ హత్య సందర్భంలో ఈ అరెస్టు జరిగింది-

ఒరిస్సాలో ఏ పార్టీకి మెజార్టీ లభించని వైనం

బీహార్ శాసనసభలో కాంగ్రెసుకు పరిపూర్ణ మెజార్టీ లభ్ధి

కటక్, మార్చి 22

ఒరిస్సా శాసనసభకు జరిగిన ఎన్నికల ఫలితాలన్ని ప్రకటించబడినవి. ఏ ఒక్క పార్టీకి ప్రభుత్వాన్ని స్థాపించే మెజారిటీ లభించలేదు. శాసన పక్షమైన కాంగ్రెసుకు 140 మంది సభ్యులుండే శాసనసభలో 53 స్థానాలే లభించినవి, మరో 15 స్థానాలు ఉంటేగాని కాంగ్రెసు ప్రభుత్వాన్ని స్థాపించలేదు.

గణతంత్ర పరిషత్తుకు 51 స్థానాలు, ప్రజాసోషలిస్టులకు 11, సి పి ఐ-కి-9, జార్ఖండ్ పార్టీకి 5, లోహియా సోషలిస్టుపార్టీకి కేవలం ఒక స్థానం, స్వతంత్రులకు 7 స్థానాలు లభించినవి.

ఇందు గణతంత్ర పరిషత్తు మాజీ రాజులకు పక్షం. అయితే అన్ని పక్షాలకంటే కాంగ్రెసుకే ఎక్కువ స్థానాలు లభించినవి.

బీహారులో కాంగ్రెసుకు మెజార్టీ

మరో బిడేండ్లపాటు అధికారంలో ఉండడానికి వీలుగా బీహార్ రాష్ట్రములో కాంగ్రెసుకు మెజార్టీ లభించినది. బీహార్‌లోనయితే యిప్పటికి 10 రాష్ట్రాలలో కాంగ్రెసుకు శాసనసభలలో పరిపూర్ణ మెజార్టీ లభించినది. 318 మంది సభ్యులుగల బీహార్ శాసనసభలో యిప్పటికి ప్రకటించబడిన ఫలితాలలో కాంగ్రెసు 170, జార్ఖండ్ పార్టీ 31, ప్రజాసోషలిస్టు పార్టీ 27, జనతాపార్టీ 22, కమ్యూనిస్టులు 7, స్వతంత్రులు 14 మంది ఉన్నారు.

బెంగాల్ శాసన సభ

ఇంతవరకూ కాంగ్రెసుకు మెజార్టీ కాని విధంగా రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌లో మరో మూడు స్థానాలు లభిస్తే కాంగ్రెసుకు మెజార్టీవస్తుంది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు (కమ్యూనిస్టు) శాసన సభకు ఎన్నికైనాడు. నిన్న రాత్రికి పార్టీల బలాబలాలు: కాంగ్రెసు 123, కమ్యూనిస్టు పార్టీ 36, ప్రజాసోషలిస్టు పార్టీ 17, ఫార్వర్డ్ బ్లాక్ 7, స్వతంత్రులు 17, మొత్తం 200.

పంజాబ్

కాంగ్రెసు 116, ప్రజాసోషలిస్టు 1, కమ్యూనిస్టు పార్టీ 6, జనసంఘం 9, సిక్కుజాతి సమాఖ్య 5, స్వతంత్రులు 13, మొత్తం 150.

రాజస్థాన్

కాంగ్రెసు 104, ప్రజా సోషలిస్టు 1, కమ్యూనిస్టు 1, జన సంఘం 6, రామరాజ్య పరిషత్తు 15, స్వతంత్రులు 29, మొత్తం 156.

ఉత్తర ప్రదేశ్

కాంగ్రెసు 275, ప్రజాసోషలిస్టు 42, కమ్యూనిస్టు 9, జనసంఘం 16, స్వతంత్రులు 71, మొత్తం 413.

అస్సాం

కాంగ్రెసు 71, కమ్యూనిస్టులు 4, ప్రజా సోషలిస్టు 8, గారోజాతీయ కౌన్సిల్ 4, ఇతర పార్టీలు 8, స్వతంత్రులు 12 మొత్తం 103.

బొంబాయి

కాంగ్రెసు 236, కమ్యూనిస్టులు 17, ప్రజా సోషలిస్టులు 36, జనసంఘం 4, ఇతర పార్టీలు 44, స్వతంత్రులు 54, మొత్తం 381.

కేరళ

కాంగ్రెసు 42, కమ్యూనిస్టులు 59, ప్రజా సోషలిస్టులు 9, ముస్లింలీగ్ 8, స్వతంత్రులు 6, మొత్తం 124.

మధ్యప్రదేశ్

కాంగ్రెసు 231, కమ్యూనిస్టులు 2, ప్రజా సోషలిస్టులు 13, జనసంఘం 10, ఇతర పార్టీలు 18, స్వతంత్రులు 14, మొత్తం 287.

మద్రాసు

కాంగ్రెసు 150, ప్రజా సోషలిస్టు 2, కమ్యూనిస్టులు 4, ఇతర పార్టీలు 33, స్వతంత్రులు 15, మొత్తం 204

మైసూరు

కాంగ్రెసు 147, ప్రజా సోషలిస్టు 18, కమ్యూనిస్టుపార్టీ 1, ఇతర పార్టీలు 4, స్వతంత్రులు 34, మొత్తం 204.

వ్యవసాయోత్పత్తిని 40 శతివరకూ పెంపొందించండి

కర్షకులకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22

భారత ప్రధాని నెహ్రూ) వ్యవసాయోత్పత్తిని 40 శతివరకూ పెంపొందించవలసిందిగా నేడు దేశములోని కర్షకులకు విజ్ఞప్తి చేశారు.

ఫార్మర్స్ ఫోరంలో ప్రసంగిస్తున్న శ్రీ నెహ్రూ) భారత దేశంలోని ఉత్పత్తి మొత్తం ప్రపంచంలో కనిష్ఠ స్థాయిలో ఉందన్నారు. ఈ ఉత్పత్తిని అధికంచేయడానికి కాంగ్రెసుకు ఉన్నదని అయనన్నారు.

ప్రధాని ప్రసంగించిన తరువాత ఫార్మర్స్ ఫోరం ప్రతినిధులు మాట్లాడుచూ ఉత్పత్తిని 40 శతిని హెచ్చించడానికి శక్తికొలదీ ప్రయత్నిస్తామని ప్రధానికి హామీ యిచ్చారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ట్రాక్టర్లను ప్రవేశపెట్టకం మంచిదే కన్నారు. లక్షలాది కర్షకులు ఉపయోగించడానికి తగినట్లు, వ్యవసాయ పద్ధతుల అభివృద్ధి యిప్పుడు అవసరమన్నారు. కొద్దిమందికి ఉపయోగపడే పరికరాలు అంత ప్రయోజనకరంకావు.

వ్యవసాయం, గ్రామాల అభివృద్ధికి డబ్బు అవసరమేనని శ్రీ నెహ్రూ) అన్నారు. అయితే మూడవ ప్రణాళికాలో దివరకు ఆ అభివృద్ధిని సాధించగలము. ప్రయత్నాలు ప్రారంభించక డబ్బుకొరకు ఎదురు చూస్తూ కూర్చుంటే అసలు పనే జరగదు. ప్రజలు తమంతతాముగా కష్టించి పనిచేసి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ఆ ప్రయత్నాలకు సహాయ పడడానికే డబ్బు తోడ్పడుతుంది, రైతులు ప్రభుత్వం పథకములు చేసేవరకూ నోరు తెరవకుండా తమముందున్న పనుల్ని చేసుకొంటూ పురోగమించాలి.

ప్రపంచ పరిస్థితిని ప్రస్తావించి ప్రపంచంలో ప్రమాదకరమైన పరిస్థితి ఉన్నదనీ, కొన్ని దేశాలు దృఢమైన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటే తప్ప కొట్టుకొని పోగలవనీ అయనన్నారు.

సికింద్రాబాదులో మురికి వేటల నిర్మూలన

మునిసిపల్ కార్పొరేషన్‌చే రు. 272 వేల స్కీము

సికింద్రాబాదు, మార్చి 21

అమ్మగూడా, గొల్లకొమరయ్య భూమి, గయాసొద్దీన్ కాంపౌండ్, రామ్‌గోపాల్ పేటలందుగల మురికి వేటల నిర్మూలించి అభివృద్ధి పరచుటకు సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ రు- 272 వేల వ్యయాన్ని నిర్ధారించినది.

ఈ స్థలములందు నివాసయోగ్యం కాని చిన్న చిన్న పూరిండ్లు గుడిసెలందు నివసించు వారికై శాశ్వత నిర్మాణ మగును.

భారత ప్రభుత్వం రు- 63 వేల సబ్సిడీని రు- 136 వేల అప్పును ఇవ్వగలదు. సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ రు- 63 వేలను ఖర్చు చేయగలదు.

అమ్మగూడలో మురికివేటల నిర్మూలనకు రు- 84 వేలు పడతాయి- ఇక్కడ 56 ఫ్లాట్లు కలవు. గయాసొద్దీన్ కాంపౌండులో 55 ఫ్లాట్లు ఉన్నాయి- వీనికై రు 139 వేలు ఖర్చు చేయబడుతాయి. గొల్లకొమరయ్య భూమిలో 27 ఫ్లాట్లు అభివృద్ధి అగుట- ఒక సంవత్సరంలోగా ఈ స్కీము పూర్తి చేయబడుతుంది-

---

వెనుకబడిన తరగతులవారికి సౌకర్యాలు

హైదరాబాద్, మార్చి 22

1954 జూలైలో జారీ చేయబడిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులను ఇంటర్ మీడియేట్ పరీక్షలో ఉత్తీర్ణులైనను లేదా రాష్ట్రంలో పట్టభద్రులైనను, లేక యితర విశ్వవిద్యాలయాల నుండి సమానమైన డిగ్రీలు పొందియున్నను, ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమీషన్‌వారి ఆధ్వర్యములోగల లేక తత్సంబంధి వెనుకబడిన ప్రభుత్వోద్యోగానికైనా దరఖాస్తు చేయునట్లయితే బిల్లులకవలసిన హక్కునుండి మినహాయింపబడుట జరిగింది- ఈ మినహాయింపు డి- 31-12-1956 వరకు వర్తించునట్లు ఆ ఉత్తర్వులు జారీ అయినవి- కాని ఇదే మినహాయింపు షెడ్యూల్డుకులు అభ్యర్థులకు డి- 31-12-1960 వరకు వర్తింపచేయబడింది- కాగా వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు కూడా యీమినహాయింపు ఆ తేదీవరకు వర్తింపచేయుటానికి ఇప్పుడు ప్రభుత్వం నిశ్చయించినది.

నర్సంపేట తాలూకా బంజారా మహాసభ

బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకొనాలని అధ్యక్షుని (స్వకీయ విలేఖరి)

వరంగల్లు, మార్చి 17

నర్సంపేట తాలూకా బంజారా మహాసభ నిన్న సాయంత్రం కొయ్యూరులో శ్రీ దీపలాల్ చౌహాన్ ఆంధ్ర రాష్ట్ర బంజారా సేవా సంఘ అధ్యక్షుని అధ్యక్షతన జరిగినది. సమావేశానికి తాలూకా అన్ని ప్రాంతాలనుండి దాదాపు 100 మంది ప్రతినిధులు హాజరయినారు.

సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ఇటికాల మధుసూదన్ రావు యాం- పి గారు ఇలా అన్నారు: "తెలంగాణములోని బంజారాలు కాలాన్ని అనుకరిస్తున్నారు. వారి అభివృద్ధికోసం పాఠశాలలు, వైద్య శాలలు, వ్యవసాయ కేంద్రాలను ఇప్పటికంటే అధికంగా స్థాపించటం ఎంతైనా అవసరం. దీనికిగాను భారత మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు గైకొనవలసి యుంటుందని అన్నారు.

పల్లెలలో ఎక్కడనో అడవిమధ్యన ఉంటున్న వీరి అభివృద్ధికై ఎన్నో ప్రణాళికలు చేయబడుతున్నవి వినబడుతున్నవి. విజయవంతంగా పెరచేర్చుటకు బంజారాల సహకారం కూడా ఎంతో కావలసియున్నది. మరియు బంజారాలు వ్యక్తిగత పక్షముల వారి మాటలు నమ్మక కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్-మరియు దేశాభివృద్ధికి పాటుపడవలయునని కోరినారు-

శ్రీ రంగనాయకులుగారు మాట్లాడుతూ ప్రభుత్వం వీరి అభివృద్ధికై ఈ ప్రదేశములో కొంత మొత్తమును కేటాయించినదని అన్నారు.

దీపలాల్ చౌహాన్‌గారు బంజారా లంతా కాంగ్రెస్‌లో చేరి జాతీయతకు కృషి చేయాలని కోరినారు.

శ్రీ రామానుజ సిద్ధాంతసంఘ ద్వితీయ వార్షికోత్సవం

సికింద్రాబాద్, మార్చి 22

సంఘమునొక్క ద్వితీయ వార్షికోత్సవము, సికింద్రాబాద్ కోటేశ్వర విధిలోని శ్రీనివాసపెరుమాళ్ళయోక్క సమక్షమున 1957 మార్చి 23, 24 తేదీలలో అనగా శని, ఆదివారములలో జరుపుటకు నిశ్చయించబడినది కావున భక్తులందరు ఈ మహోత్సవమున సకాలమున పాల్గొని విజయవంతముగా జరిపించవలెనని కార్యనిర్వాహకులు కోరుచున్నారు.

ఘార్తి అల్యూమినం ఫుట్ బ్రిడ్జి



60 అడుగుల పొడవుగల ఈ వంతెన ఫౌల్‌చెల్మ్‌లోని ఎల్బోకనాల్‌పై నున్నది. బ్రిటన్‌లో మరెక్కడా ఘార్తి అల్యూమినం వంతెనలేదు.

కొత్తరకం విమానం



వికర్స్ విస్కౌంట్ 800 అనే ఈ కొత్త విమానం లండన్‌నుండి న్యూయార్కుకు ట్రయాజాన్ని ప్రారంభించినది. ఆ తరువాత అది యితర ప్రాంతాలకు కూడ వెడుతుంది.

అమెరికాకు తోళ్ళ ఎగుమతి

మద్రాసు, మార్చి 22

ఇండియాకు వచ్చిన అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యులు, తోళ్ళ ఎగుమతి అభివృద్ధి మండలి సభ్యులు ఈవేళ యిక్కడ సమావేశమైనారు ఈ సమావేశంలో తోళ్ళ ఎగుమతి అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. టి. రంగన్ ప్రసంగిస్తూ భారత దేశమునుండి అమెరికాకు మరింగా తోళ్లను ఎగుమతి చేయడానికి అవకాశాలు కల్పించవలసిందిగా కోరారు.

కేంద్ర తోలు పరిశోధన సంస్థ కార్యదర్శి అసిస్టెంటు డైరెక్టర్ డా. నాయుడమ్మ ప్రసంగిస్తూ అమెరికా వ్యాపారస్థులకు రావలసిన వివిధ రకాల తోళ్ళను ఇక్కడి వ్యాపారస్థులు సరఫరా చేయగలరని, అమెరికాలోనికొనుగోలుదార్లకు అవసరాలేమిటో తెలియజేస్తే వాటిని భారతీయ వ్యాపారస్థులు తీర్చగలరని అన్నారు. ఇండియాలో తోళ్ళను పదును చేయించే వారూ, అమెరికాలోని మనుతి చార్లూ సమావేశమై అన్యోన్యం తమ సమస్యలను చర్చించుకుంటే లాభకారిగా ఉంటుందనుకూలించారు. అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ మెల్లెన్‌బర్గు మాట్లాడుతూ అమెరికాకు మేలిరకంతోళ్ళను సరసమైన ధరలకు సరఫరా చేసినట్లయితే, వ్యాపారస్థులు విదేశాలకు భారత దేశమునుండి తోళ్ళను మరింత చేసుకోగలరని అన్నారు.

ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఫోర్బెస్ మాట్లాడుతూ తోళ్ల ఎగుమతి అభివృద్ధి మండలి వెంకోల్పించుటకు భారత ప్రభుత్వాన్ని అభినందించారు.

హిందీ ప్రచారక విద్యాలయములు

విజయవాడ, మార్చి 20

ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘం వారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి హిందీ ప్రచారక విద్యాలయములు తిరిగి మే ఆరవ తేదీనుండి ప్రారంభింపబడును. శిక్షణ కాలము ఒక సంవత్సరము. 'విశారద' పరీక్షలో ఉత్తీర్ణులైనవారు మాత్రమే విద్యాలయములో ప్రవేశార్హులు. హిందీయోగ్యతతో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ప్రభుత్వంనుండి ఉపకార వేతనము (స్టయిపెండ్) లభించే అవకాశ మున్నదనవచ్చును. విద్యార్థుల సంఖ్యనుబట్టి మద్రాసు, హైదరాబాదు, తిరుచిరాపల్లి, విజయవాడ, వెంకటగిరులలో విద్యాలయములు నడుపబడును.

నియమిత దరఖాస్తు ఫారములు నియమావళికై శ్రీశిక్షామంత్రి) దక్షిణ భారత హిందీ ప్రచారసభ కార్యాలయానికి వ్రాయవలెను. శ్రీశిక్షామంత్రి, దక్షిణ భారత హిందీ ప్రచారసభ కార్యాలయం, రాయపురం, మద్రాసు 17 అడ్రసుకు పంపవలెను."

అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు

12 లక్షల మందికి ఉద్యోగ సదుపాయాలు

న్యూఢిల్లీ, మార్చి 22

అఖిలభారత ఖాదీమరియు గ్రామ పరిశ్రమలబోర్డు 1953 54లో నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు చూపింది. ఇప్పుడు ఆ సంఖ్య 12 లక్షల మందికి ఉద్యోగాలు చూపింది.

మొత్తం 12 లక్షల మందిలోను 7,93,000 మంది ఖద్దరు పరిశ్రమలో పనిచేస్తున్నారు. వారిలో 6 లక్షల 96 వేల మంది నూలు పడుకువారున్నారు, 78,000 మంది నేత నేసే వారున్నారు.

అంబర్ చరఖా కార్యక్రమం క్రింద రానున్న సంవత్సరాలలో ఉద్యోగ అవకాశాలు పెంపొందగలవు. ఈ పథకం అమలులోకి వచ్చిన యీ కొలది నెలలలోనే 45,484 మంది స్త్రీపురుషులకు 5000 మంది నేత నేసేవారికి 1,000 మంది యితరులకు పనిచూపబడింది.

ఆసియా దేశాల సహకారం పెంపొందాలి

బాంగ్‌కాక్‌లో శ్రీ కె. బి. లాల్ ప్రసంగం

బాంగ్‌కాక్, మార్చి 22

ఆసియా దేశాల ప్రజలు తమకు గతంలోగల అనుబంధాలను పునరుద్ధరించుకోవాలని ఒకరికొకరు సహకరించుకుంటూ అభ్యుదయం సాధించాలని ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక సంస్థకు చెందిన వ్యాపార, పారిశ్రామిక సంఘ సమావేశానికి హాజరైన భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కె-బి లాల్ ప్రతినిధులతో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

మోనపు అంబర్ చరఖాలు

హైదరాబాదు, మార్చి 21

హైదరాబాదు ఖాదీసమితి కార్యదర్శి శ్రీ భానుదేవ నాయక్ ఒక ప్రకటనలో అనధికార వ్యక్తులచే అమ్మబడే అంబర్ చరఖాలను కొనవలదని ప్రజలను హెచ్చరించారు. అట్టి చరఖాలు నిరుపయోగమైనవి. అఖిలభారత ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు చే తరఖాలను సర్టిఫై చేయబడి ఉంది.

రాయవరం మద్రాసు - 17 మద్రాసి పొందగలరు. దరఖాస్తు ఫారములు నిర్ణీత ఒకటవ తేదీ నాటికి గాని అందక ముందుగా గానే శిక్షామంత్రి, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, త్యాగరాయనగర్, మద్రాసు 17 అడ్రసుకు పంపవలెను."

వాణిజ్యవార్తలు

గుబ్బాబుచ్చయ్యగారి కింగ్ కోఠీలోని కమీషన్ ఏజంటు

పెరిఫోన్ నం. 4941

(రోజు రేట్లు)

హైదరాబాద్, 22-3 1957

120 కేజీల బస్తా ధరలు

పొడుగు బియ్యం	60-0-0	62-0-0
సాంబర్లు	61-0-0	63-0-0
సాంబర్లు	64-0-0	67-0-0
సాంబర్లు	80-0-0	75-0-0
సూకలు	40-0-0	45-0-0
వరంగల్ సాంబా	80-0-0	85-0-0
వరంగల్ సాంబా	64-0-0	68-0-0
కందులు పెద్దవి	43-5-0	44-4-0
కందులు సన్నవి	38-13-0	40-12-0
మినుములు	59-0-0	61-0-0
పెసరలు		44-0-0
శెనగలు	35-0-0	38-0-0
శెనగపప్పు	42-0-0	48-0-0
పప్పుగోన్నలు		41-8-0
మిరపకాయలు	120-0-0	165-0-0
పసుపు	53-0-0	56-0-0
పెసపప్పు		46-4-0
ఉల్లిగడ్డ కొత్త	15-0-0	20-0-0
చింతపండు కొత్త	35-0-0	45-0-0
వెల్లుల్లిరేకలు	100-0-0	120-0-0
ఇలాయితలు కుచి	(సం॥1.8)	
శోధనకర్కటి	(సం॥1.8)	93-8-0
పెద్దకరిపప్పు		58-0-0
దిన్నకరిపప్పు		54-0-0
పెసరపప్పు		54-0-0
పెసరపప్పు	62-0-0	65-0-0
మినుపపప్పు	80-0-0	83-0-0
ఎండుకొబ్బరి		47-0-0
ఉలువలు		23-0-0
ఆముదాలు	67-3-0	67-5-0
నద్దలు		

12 కేజీల మూటలు

అల్లం	2-8-0	3-8-0
వెల్లుల్లి కక్ష	4-0-0	6-8-0
అలాకక్ష		2-12-0

40 కేజీల మూటలు

కొయ్యి	120-0-0	130-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు ప్రాయించినాము- గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

పండి బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సికందరాబాద్

పెరిఫోన్ నం. 4890.

హైదరాబాదు, మార్చి 22	
బంగారం	104-12-0
అశోకచక్ర	105-4-0
నవరసు	70-0-0
వెండి 100 తు-	179-0-0
చిల్లర తు- 1 కి-	1-13-0

రేడియో

హైదరాబాద్

[1.[illegible] మీటర్లు (730 కిలోసైకిళ్లు)

ఆదివారం, మార్చి 24

ఉ॥ 6-50 సుప్రభాతం (భ), 7-00 తె- వా, 7-15 కార్యక్రమ వివరణ కర్ణాటక సంగీత పాఠం 7-30 అన్నమాచార్య కీర్తనలు 7 45 శ-వా, 8 00 ఆం-వా, 8 15 హిం-వా, 8 30 హిందూస్థానీ సంగీత పాఠం 8 45 వి- ఎ దేవి: భజన్ 9 00 అవో బచ్చో పిల్లల కార్యక్రమము (హిందీ, ఉర్దూ) 9-45 బాల వినోదం నిర్వహణ: స్థపతి రాఘవరావు ఈ వారపు పాట (భ), ఉత్తర మధుర (నాటిక రచన: పి. ఎస్ ఆర్. ఆంజనేయ శాస్త్రి శాయాయ్యతము మా (భ), బృందగానం: ఎ వి, సావిత్రి, మీకథలు డి-లక్ష్మీకుమారి ఉత్తరాలు పి. సెంగల్వ 10 30 ప్రగతి నివేదిక 10 35 టి. టి సీత 11-00 రాఘవరావ్ జోషీ: ఖయాల్ దేశ్ విజయిత్ (ఠుమ్రీ) 11-15 మధురాణి సహానీ: సీత్ 11-30 సంగీత వినోద కార్యక్రమము (ఉర్దూ) 12 00 ప్రసార సమాప్తి-

మ॥ 12 30 ఫిల్మ్‌గానా (భ), 12 50 మ-వా, 1-00 రాఘవరావ్ జోషీ ఖయాల్ నూర్‌జాహీ ఠుమ్రీ 1 30 గీతమంజరి (భ), 1-50 తె- వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 విజయ్ నాగర్ కట్టి 5 40 స్థానిక ప్రకటనలు 5-45 మరాఠీలో కార్యక్రమము 6-30 గ్రామస్థుల కథ అనసూయ హరికథ విహారిశంకర శర్మ 7 00 తె-వా, 7-15 గ్రామస్థుల గీతావళి: ఆర్. జానకి వాతావరణ సూచన 7-30 టి. టి సీత 8 00 ప్రతిమా నాటకము (భాస) నాటిక (విజయవాడ నుండి రిలే) 8-30 సంగీత సమస్యలు 8 45 సూగమ్ సంగీత్ (భ), 9-00 ఆం-వా, 9 15 మ-వా, 9-30 రవమయి నగరములో మునిసి విశ్వాభివృద్ధి 9-45 నయ్యద్ అహ్మద్: ఠుమ్రీ (ఎ-భ), 10 00 రాఘవరావ్ జోషీ. ఖయాల్ బసంత్ 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357-1 మీటర్లు [840 కిలోసైకిళ్లు]

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార సూచనలు, 6-40 భక్తిరంజని (ఎ-భ) బ్రహ్మ సంకీర్తనలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7 30 మల్లిగాణి పొందరరాజన్ (ఎ-భ), 8-00 ఆం-వా, 8-15 వాద్యబృందము మోనమురేజా-మమీర్ కల్యాణి (ఆ) త్యాగరాజు, మనసా శ్రీరామదం మనుతుకనోసారి (ఆ) త్యాగరాజు, 8 30 ఆకాశవాణి సంస్కృత కార్యక్రమము, కథాక్రమ స్వీయకవిత: కె-ఎ-కై పి దీక్షిత్, 8 45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ-బి-ఆర్ వాద్యబృందము (మద్రాసునుండి రిలే), 1 30 గానసుధ (భ), ఎన్-సి వసంత కోకిలం, కద్దమవారికి తోడి, ఎటు లైన భక్తి-సాయి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ-భ) 2-15 ఆటవిడుపు (మద్రాసునుండి రిలే), 3 00 'శ్రీ 420' ఆర్-కె ఫిల్మ్స్‌వారి సంక్షిప్త శబ్ద చిత్రము (హిందీ), సంగీత నిర్వహణ: శంకర్ జైకిషన్, నటీనటవర్గము: నర్గిస్, రాజ్ కపూర్, నదీరా, నిమ్మి, మధుకర్, లలితా పవార్, హరిసింగ్ బాసాని, నానా పల్సీకర్, రషీద్ ఖాన్ మహ్మద్ మియాన్ (మద్రాసునుండి రిలే), 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కె రంగస్వామి, 6 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము, 6-05 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము, వీరభొల్లిలి బుర్రకథ, నిర్వహణ: ప్రయాగ నరసింహశాస్త్రి బృందం, 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము వీరభొల్లిలి (కథ వాయి), 7 30 గీతావళి. పంచిగాము పెద్దన్న, 7 45 సంప్రదాయ నాటక సంగీతము (ఎ-భ), 8 00 ప్రతిమా నాటకము (భాస) నాటిక, రేడియో అనుకరణ పింగళి లక్ష్మీకాంతం, 8-30 సంగీత సమస్యలు, 8-45 ఫిల్మ్‌గీతాలు (భ), 9-00 ఆం-వా, 9 15 గీతావళి: పంచిగాము పెద్దన్న, 9 30 రవమయి నగరములో మునిసి విశ్వాభివృద్ధి (మద్రాసునుండి రిలే), 9-45 కల్పలత-శోకలు కోరినపాటలు (భ), 10 00 కె. రంగస్వామి, 10-30 ప్రసార సమాప్తి.

Kirloskar

కిర్‌లోస్కర్ విద్యుత్ పంపింగు సెట్లు.



కిర్‌లోస్కర్ పంపులు దేశమందంతటా వ్యవసాయుకులు మరికర్మకార్యాలయములు వీటిలో అధిక ప్రాముఖ్యతను చెందినవి కారణము, అవి చాలా త్రదముగా అధిక కాలము ఉపయోగమునకు వచ్చును.

కిర్‌లోస్కర్ బ్రదర్స్ లి., కిర్‌లోస్కర్ వాడి, దక్షిణ సతారా జిల్లా

GUJARAT

హాబ్ డబ్

పిల్లల సర్వరోగ నివారిణి.

సీసా. 0-6-0

వాడు పద్ధతి: వాడు పద్ధతి సీసాతో పంపబడును.

అన్ని మందుల షాపులలోను దొరుకును.

దేశీదవాఖాన ఫోన్ 4984

మోజంజాహీ మార్కెట్ హైదరాబాదు -1



నేటి రాత్రి నేటి రాత్రి

ఇంపైనపాటలు మనోహర నృత్యములతో నిండిన గాథ

నీలా వారి

సి. ఐ. డి.

[తెలుగు]

సాగర్ ప్యారమౌంట్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

2వ వారము

రాజరాజేశ్వరి

వరంగల్.

[Cima] నవయుగ విడుదల.

2వ మహత్తర వారము

మోహన్ సేగల్ వారి

"న్యూఢిల్లీ"

కా॥ వైజయంతిమాల, కిశోర్ కుమార్, రాధాకిషన్.

చిత్రా సికింద్రాబాదు

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

8 వ సంయుక్త వారము.

కెంపురాజ్ వారి కానుక

'సలదమయంతి'

(తెలుగు)

కా॥ భానుమతి- కెంపురాజ్- రేలంగి- నాగయ్య-

రీగల్ హైదరాబాద్.

(Cima) పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

సాహసోపేతమైన ప్రేమఘట్టములలో నిండిన వినోదరస చిత్రము.

విజయా ప్రొడక్షన్స్

"మిస్సమ్మ"

[తెలుగు]

కా॥ సావిత్రి, జమున, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి.

దర్శకత్వం:- ప్రసాద్. సంగీతం.- ఎస్. రాజేశ్వర్ రావు.

ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేడు 2-30 గం॥ తప్పక చూడండి.

[Trupix] విజయా రిలీజ్.

7 వ సంయుక్త వారము

విశోదము ఉల్లాసము కలిగించు ఉత్తమ చిత్రము.

అలంకార్ చిత్రా వారి

'బారిష్' [హిందీ]

తారాగణం: దేవానంద్, నూతన్, లలితాపవార్, గోప్, అన్వర్.

దిల్‌షాద్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు.- 3-15, 6-15, 9-30 గం॥

మరియు

మెజస్టిక్ కాలా.

విజయా డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్, సికింద్రాబాద్.

(Trupix)

అగ్నిప్రమాదంలో ఇరువురు స్త్రీల మృతి

మూడు ఆంధ్ర గ్రామాలలో అగ్నిప్రమాదాలకు లక్షన్నర ఆస్తినష్టం

హైదరాబాదు, మార్చి 22

గత వారం రోజులలో ఆంధ్రలోని మూడుచోట్ల అగ్నిప్రమాదాలు సంభవించి సుమారు రు. 1,50,000 విలువగల ఆస్తినష్టమైనట్లు రాష్ట్ర రాజధానికి చేరిన సమాచారం తెలియచేస్తున్నది.

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం తాలూకా దుర్గాడ గ్రామంలో సుమారు 600 గుడిసెలు భస్మీకరమైనవి. సుమారు 50,000 రూపాయల నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేయబడింది. కెంటనే అగ్నిమాపకదళంవారువచ్చి మరికొంత నష్టంసంభవించకుండాఆరికట్టారు.

రెండవ అగ్నిప్రమాదం రాజమండ్రి తాలూకా కాటవరం గ్రామంలో జరిగింది. ఫలితంగా రెండు గుడిసెలు, 4 గడ్డివాములు కాలిపోయినవి. రు- 5,000 విలువగల పొగాకుగల నాలుగు పాకలుకూడ దగ్ధమైనవి-

ఒక స్త్రీ చీర ప్రమాదవశాత్తూ అంటుకొని అయిదుగురి నివ్వుటూ పడాలని దోహదం చేసిందట. ఆ స్త్రీ రాజమండ్రి ఆసుపత్రిలో మరణించినది. ఈగ్రామంలోకూడ అగ్నిమాపకదళంవారు వెంటనే వచ్చి మంటను ఆర్పివేశారు.

విశాఖపట్నం జిల్లా పాలకొండ తాలూకా బడెవలస గ్రామంలో మార్చి 18వ తేదీన జరిగిన అగ్నిప్రమాదం సంభవించినది. అక్కడ ఇరువురు స్త్రీలు అగ్నిలో మరణించారు. రు 1 లక్ష విలువైన ఆస్తినష్టమైనది.

ఒక యింటి ప్రమాద వశాత్తూ నివ్వుటుకొని 920 యిండ్లకు వ్యాపిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆహారధాన్యాలు, బంగారం, రెస్పీనోట్లుకూడ అగ్నిలో దహనమైనవి. తమ ఆస్తిని రక్షించుకొనే ప్రయత్నంలో ఇద్దరు స్త్రీలు కాలిపోయి చనిపోయారు.

ఈ అగ్నిప్రమాదం వార్త విన్న సమీప గ్రామాల ప్రజలువచ్చి నిరాశ్రయులైనవారికి తిండి గింజలిచ్చారు.

స్థానిక ప్రభుత్వోద్యోగులుకూడ వారికి సహాయం చేస్తున్నారు.

శ్రీ తారాచంద్ గుప్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకొరకుగాను లేబర్ కోర్టుగా నియమింపబడ్డారు- ఈ కోర్టు హైదరాబాదులో పనిచేయనున్నది.

సిమ్పారు కార్మికులు నమ్మెకు దిగుతారా?

శ్రీ జి. సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 21

1955-56 సంవత్సరానికి బోనసును చెల్లించనందుకు నిరసనగా సిర్పూరు పేపర్ మిల్లు కార్మికులు సమ్మె చేయాలని సంకల్పించినట్లు వచ్చు కార్యదర్శి శ్రీ జి సంజీవ రెడ్డి ప్రకటించినారు.

మిల్లు మేనేజిమెంటు, కార్మికుల మధ్య అంగీకార విదేశ్లు కాకి నిర్వించడానికి తగు బోనసను చెల్లించకపోవడం విమర్శాన్ని కల్గించునని అలా చెల్లించకపోవడం కార్మికులలో అసంతృప్తిని కల్గించినదని ఆయన పేర్కొన్నారు.

విశాఖాబాద్‌లో గవర్నర్ మకాం

హైదరాబాద్, మార్చి 22

గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేదీ మిలటరీ కార్యదర్శి వెంటరాగా నిన్న కారులో హైదరాబాద్ జిల్లాలోని విశాఖాబాదకు వెళ్ళారు ఆయన మార్చి 25 వ తేదీన రాజధాని చేరుకొంటారు.

నగరంలో దొంగతనాలు

హైదరాబాద్, మార్చి 21

ఎవరో తెలియనివారు మార్చి 18 వ తేదీ రాత్రి విశ్వవిద్యాలయ ట్రాన్సుపోర్టు విభాగంలోప్రవేశించి రు 400 విలువగల వస్తువులిని అపహరించారు. వారు ఆవరణలో గల ఎలక్ట్రిక్ స్తంభం ఎక్కి లోపలకు దిగారు.

ఒక్కియువకుడు మూల్కాపేటలోని మూసివి లోపలి ప్రవేశించి 5,100 విలువైన ఫోనులను అపహరించాడు. అతనిని కరుగాత పట్టుకొన్నారు.

కీటక శాస్త్ర పరిశోధనలు

న్యూఢిల్లీ, మార్చి 21

భారతదేశంలోని వలు ప్రాంతాలలో సర్వేలు, పరిశోధనలు జరపడానికి 15కీటక శాస్త్ర కేంద్రాలను సంకల్పించాలని కాంతి కు కేంద్ర రెవుక పథకయోజ్కీటక శాస్త్ర ఉపసంఘం సిఫారసు చేసింది. భారత ప్రభుత్వ పంటల రక్షణ సలహాదారు డాక్టర్ కె. బి- లాల్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇద్దేశంతో ప్రసంగిస్తూ అన్నాడు కష్టపడి పనిచేసి దేశాన్ని సాగిస్తూ యితరులకు మార్గ దర్శకం కావాలింగా అయిన వారికి ఉద్యోగం కాదు

కేరళలో కమ్యూనిస్టుల ప్రభుత్వం

కేంద్ర సహకారంతోనే పనిచేస్తుందని హామీ

న్యూఢిల్లీ, మార్చి 21

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ, అజయఘోష నేడొక ప్రకటనలో కేరళలో కమ్యూనిస్టులు స్థాపించే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే పనిచేస్తుందని హామీ యిచ్చారు.

కేంద్రక ప్రభుత్వ స్థాపనే కేరళను ఎగ్రార్కాంటుల్ని సమస్య. గత విదేశ్లలో అక్కడ ఎరు మంత్రి వర్గాలు మారినవి. దానిలో కేరళ ప్రజలు విసుగు చెందారు" అని అయనన్నారు.

కమ్యూనిస్టుల విధానం

ఎర్నాకులం, మార్చి 21: కేరళ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమేనన్ నేడిక్కడ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీమంత్రి వర్గాన్ని స్థాపించగలదన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ పాలిట్ బ్యూరో మార్చి 21న యిక్కడ సమావేశమై కమ్యూనిస్టు ప్రభుత్వం ఎలా పనిచేయాలో విధానాన్ని నిర్ణయిస్తుంది.

కమ్యూనిస్టులు బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ కె. వి. థామస్ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బలపర్చగలనని నేడొక ప్రకటన చేశారు- సలహాలను ఇతర స్వతంత్ర సభ్యులు [కమ్యూనిస్టులచే బలపర్చబడినవారు] యింకను ముందే అట్టి ప్రకటనలు చేశారు-

---

పోర్చుగల్ వైఖరిలో మార్పు ఏమీలేదు

ఎ. కె. చాందా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22

విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ అజిత్ కె చాందా నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ గోవా, దమన్, దయ్యూ విషయంలో పోర్చుగీసు స్థావరాలిని భారత ప్రభుత్వానికి అప్పగించే విషయమై పోర్చుగీసు ప్రభుత్వ వైఖరిలో మార్పు ఏమీ రాలేదని అన్నారు.

న్యూఢిల్లీలోని తపాలాశాఖ భారతీయ కార్యాలయ కార్యదర్శి భారతదేశం ఆరవ పథకం 1957 ఇనవరిలో గోవా, దమన్, దయ్యూ, దాదానగర్ హవేలీ అక్కడి పరిస్థితుల్ని వివరిస్తూ భారత ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు.

కార్మిక ధార్మిక కార్యాలు

స్త్రీల దుస్తులు కుట్టే కార్మికుల యూనియన్ విరాళం

న్యూయార్క్, మార్చి 22

స్త్రీల దుస్తులు కుట్టే కార్మికుల అంతర్జాతీయ యూనియన్ కార్మిక, ధార్మిక సంస్థలకు 1956లో 323 600 డాలర్లు విరాళం ఇచ్చినట్లు దాని అధ్యక్షుడు జేకబ్ డూబిన్‌స్కీ తెలియచేస్తున్నారు. ఈ విరాళాలు ఈ యూనియన్ అంతర్జాతీయ కార్యాలయం మాత్రమే ఇచ్చినదని ఆయన అన్నారు. స్థానిక యూనియన్లు, 440,000సభ్యులుగల కార్మిక సంస్థలు జాయింట్ బోర్డులు 1956 లో ఇచ్చిన దాదాపు 700,000 డాలర్ల విరాళాలు ఇందులో చేరలేదు.

బ్రిటన్‌లో మరణశిక్ష రద్దు

అయితే ఆరు రకాల హత్య విషయంలో మరణశిక్ష విధింపు

లండన్, మార్చి 22

ఆరు రకాల కూసి విషయంలో మినహా బ్రిటన్‌లో మరణశిక్ష రద్దు చేయబడింది. పార్లమెంటు ఆమోదించిన ఈ విషయమైగల బిల్లుకు రాణి ఆమోదించింది

మరణశిక్ష విధింపుక కారణం అయ్యే ఆరు అంశాలు: 1 నిర్బంధించబడిన ఖైదీకడు మరో చోట కూసి చేసిన 2 దోపిడీ సందర్భంలో కూసి చేసిన 3 అరెస్టును నిరోధించడానికి తప్పించుకోవడానికి కూసి చేసిన 4. పైన అధికారులను, వారికి సహకరించే వారిని హత్యచేసిన 5. పోలీసు అధికారులను, వారికి సహాయంచేసేవారిని హత్యచేసిన 6 కాల్చి దండిగా, బ్రేలు దు ప్రమాదాలు కల్గించినా.

విషంపెట్టి చంపడంతోనహాయితర హత్యలకు యావజ్జీవశిక్ష విధింపబడుతుంది

ఫారోజాపై త్వరలో చైనా దాడి?

అమెరికా పత్రికలవార్తలు నమ్మబోమని అధికారుల ప్రకటన

వాషింగ్టన్, మార్చి 22

త్వరలో చైనా ఫార్మోసాను ఆక్రమించుకొంటుందని కొన్ని అమెరికా పత్రికలు ప్రకటించిన వార్తల్ని తాము నమ్మడంలేదని అమెరికా అధికారులు ప్రకటించారు.

ఫార్మోసాను రక్షించడానికి అమెరికా కృతనిశ్చయమైయున్న విషయాన్ని వారు పునర్ఉచ్చరించారు.

గాలి నింపిన మెత్తలతో ట్రక్కులు

టోకియో, మార్చి 22

జపాన్ మోటార్ల సంస్థవారు దేశంలో మొదటి ప్రయోగమైన గాలి నిండిన మెత్తలు గల ట్రక్కులను (ఎయిర్ సస్పెన్షన్ టైర్లు) తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. వాటికి అల్యూమినియం కాబిన్‌లు టర్పోతో కూడిన డీసెల్ ఇంజన్‌లు ఉంటవి- ఈ పద్ధతి ట్రక్కులలో అదుపును, పనులను సులభంచేసే గాలి మెత్తలు ఉంటాయి-

---

వార్తాపత్రికల కొత్త ధరలు

కలకత్తా, మార్చి 21

భారత మరియు ఈస్టర్న్ వార్తాపత్రికల సంఘ కలకత్తాశాఖ సమావేశంలో ఏప్రిల్ 1 నుండి వార్తాపత్రికల రేట్లు ఈ క్రింది విధంగా పెంచాలని నిర్ణయించడమైనది.

1 అణా- 7 నయాపైసలు
అణన్నర- 10 నయాపైసలు
2 అణాలు- 13 నయాపైసలు
రెండున్నర అణాలు- 16 నయాపైసలు

పురాతత్వ పరిశోధనలు

భారత ప్రభుత్వ గ్రాంటులు

న్యూఢిల్లీ, మార్చి 22

పురాతత్వ పరిశోధనలు సాగించే మిత్రం విశ్వవిద్యాలయాలకూ, తదితర పరిశోధనా సంస్థలకూ భారత ప్రభుత్వం గ్రాంటులు మంజూరుచేయ నిర్ణయించిందని ఇక్కడ తెలియవచ్చింది. ఈ పరిశోధనలు సాగించడానికి అయ్యే ఖర్చులో సగానికి మించకుండా యీ గ్రాంటులు యివ్వబడతాయి-

ఇందునిమిత్తమే దక్కను పరిశోధనా సంస్థకు అయిదు లేల రూపాయలూ, కలకత్తా విశ్వవిద్యాలయానికి 2,500రూపాయలూ గ్రాంటుగా యివ్వబడినదనుకూడా తెలియవచ్చింది.

వైరోనుండి మీనన్ తిరిగిరాక

న్యూఢిల్లీ, మార్చి 22

పోర్టుఫోలియో లేనికేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ వి. కె కృష్ణ మీనన్ (నిన్న రాత్రి) వైరోనుండి విమానంలో యిక్కడికి వచ్చారు ఆయన తాజా విమానాశ్రయంలో చేదియున్న విలేఖరులతో ముచ్చటిస్తూ తన వైరో పర్యటన చాల ఉపయుక్తమైన దన్నారు. చర్చించవలసిన అన్ని అంశాలూ తాము చర్చించామన్నారు.

మధ్యప్రాచ్యంలో యిటీవలతలెత్తుతున్న క్లిష్ట పరిస్థితుల విషయాన్ని ప్రస్తావించి అక్కడ ఎట్టి విపత్తూ వస్తుందే నూచన లేదన్నారు.

విసోతో శ్రీమతి మీరీ చర్చలు

వ్యారిస్, మార్చి 21

ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి శ్రీమతి గోల్డామీర్ నేడిక్కడకువచ్చి ఫ్రెంచి విదేశాంగ మంత్రి పినోతో చర్చలు జరిపింది.

తాను ఫ్రెంచివిదేశాంగమంత్రితో గాజా ప్రాంతంనుండి ఇజ్రాయిల్ దళాలు ఉపసంహరణ జరిగినప్పటి నుండి జరిగిన పరిస్థితిని చర్చించినట్లు ఆమె పినోతో 45 నిమిషాల చర్చల అనంతరం విలేఖరులకు చెప్పింది.

గ్రామ పరిశ్రమల అభివృద్ధి

నాలుగు కోట్లకువైగా ప్రభుత్వ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, మార్చి 22

గ్రామ పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకుగాను అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వాలకూ కేంద్రప్రభుత్వం 1957వ ఇవరి నెలాఖరు వరకూ 4,04,71 607 రూ- ల మొత్తాన్ని గ్రాంటుల రూపంలోనూ, ఋణాల రూపంలోనూ మంజూరు చేసింది

"అమరావతి హోటల్" ప్రారంభోత్సవము

హైదరాబాద్, మార్చి 22

హైదరాబాదు స్టేటుబ్యాంకు పక్కన యిటివరకు పేరుమోసిన "ఆనాం హోటల్" నిర్వహింపబడిన భవనములో నేటిసాయంత్రము 4గం 5-30 లకు "హోటల్ అమరావతి" అనుపేరుతోగుంటూరుజిల్లా తెనాలి జడివరు- దీని ప్రారంభోత్సవము గృహశాఖమంత్రి శ్రీ దేవదాస్ గోపాలరెడ్డిగారు చేశారు- వారు ఇది అమరావతి తుళనామములో, శాలివాహనశకచైత్రమాసపు 1వ తేదీన స్థాపింపబడుట సంతోషదాయకమనియు, కనుకచక్కగాఅభివృద్ధిచెంది, చాలకాలము ప్రజాసేవచేయగాక అనియు ఆశీర్వదించుచు, రెండుమాట లుచేశారు- మంత్రి మొదలగు ఇతర ప్రముఖులు శాఖీ క్లబ్బులలోపలె, యిచ్చట కూడ రాజకీయ పార్టీలవారు పరస్పరంకలిసి మాట్లాడుకొనుటకు తగు ఏర్పాటుయిండుట గుర్తించి అనుమతియిచ్చుట- ప్రదర్శనల తిన్నత స్థాయి ఏమాత్రము తక్కువ కుచిరము గాను, ఆకర్షకంగాను నుండుట రెండవది- ఈ సందర్భమున అనేక మంది ఆంధ్ర శాంతమువారు స్థానిక ప్రముఖులువచ్చి విందులో పాల్గొన్నారు

వరంగల్‌లోని సత్రంవిక్రయం? (స్వ. వి-)

వరంగల్, మార్చి 22

18 3-57 రాత్రి 11 గంటలకు శ్రీముదాసాయిలు ఎం- ఎల్- ఏ- గారి అధ్యక్షతన జరిగిన ఒక సమావేశములో వరవర లక్ష్మీనరసిమ్మ సత్రమును విక్రయించుటకు పూనుకొనుటకు సాహసించినారో బోధపడటం లేదని పేర్కొనబడింది ఎంతో వెంటు యాస్థ ప్రకారముగా కొనుటకు వీలులేదు. ఒకవేళ కొన్నవారు నష్టమునకు వారే బాధ్యులగుదురు. కాని వెంటనే సత్రమునకు సానుభూతి చూపవలసిన బాధ్యత నగర ప్రజల మీదనే వున్నది. వరంగల్ పురపాలక సంఘములో డబ్బు లేక పాత్రులు స్థితిలో లేక ప్రస్తుతపరిస్థితులను అమ్మకాలు తీర్మానాల సరికాదని పేర్కొన బడింది.

వ్యాధిపేరు కనుగొని ...



... చికిత్సను తెలిసికొనుడు

అజీర్ణమే అన్ని జబ్బులకు మూలకారణము. కాని, "పాచినాల" అను ఔషధమును సేవించిన యెడల పై నుదహరించిన రోగములను నివారించి అజీర్ణమును పోగొట్టి, ఆమాశయమునకు బలమును చేకూర్చును.

పాచనాల్

అజీర్ణమునకు రామబాణము

హుందర్డు



అహమద్ అండ్ కంపెని
డిస్ట్రిబ్యూటర్స్:-
హుందర్డ్ దవాఖాన
మూసీ బజార్ కాప్సర్
మోజంజాహీ మార్కెట్ దగ్గర, హైదరాబాద్-[4]

6 వ సంయుక్త వారము

ఒక పర్యాయము చూస్తే మరల మరల చూడవలెనని అనిపించును.

మీరు చూడనిపెండల నేడే తప్పక చూడండి.

పొన్నలూరి బ్రదర్స్ వారి

"భాగ్యరేఖ"

తారాగణం.- యన్. టి. రామారావు- జమున- రేలంగి, జానకి- రమణారెడ్డి- సి. యస్. ఆర్. సూర్యకాంతం-

దర్శకత్వం:- బి యస్. రెడ్డి.

ప్యాలెస్ అజంతా చౌదరి

హైదరాబాదు. సికిందరాబాద్. వరంగల్.
(Trupix) (పూర్ణా రిలీజ్)

నేటిరాత్రి నేటిరాత్రి

ఫిల్మిస్థాన్ వారి

పేయింగ్ గెస్ట్



తారాగణం.

దేవానంద్, సూరజ్, యాకుబ్, మధుబాలి, నజీర్, జాగిర్ దార్

అశోక్ లిబర్టి

హైదరాబాద్ హైదరాబాద్

(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

ముచ్చటైన 3 వ వారం

మద్రాస్ సినీకార్పొరేషను వారి

'గులేబకావళి'

[హిందీ]

రాజసులోచన, జి. వరలక్ష్మి, టి. ఆర్. రాజకుమారి, యం. జి. రాంచంద్రన్.

కమల్ హైదరాబాదు.

నేడు 3 గం॥ మ్యాటిని.

సుందర్ పిక్చర్ రిలీజ్

4 వ సంయుక్త వారం

జంటనగరములలో విజయభేరి మ్రోగించుచున్న మహత్తర చిత్రము.

గౌతమ పిక్చర్స్ వారి

'పేగుచుక్క' [తెలుగు]

తా: వైజయంతిమాల- రాజసులోచన- నాగయ్య- శ్రీరామ్- బాలయ్య- ఎన్. టి. రామారావు- యన్. వి. రంగారావు- శివాజిగణేశన్- జమునీగణేశన్-

నేడు 3 ఆటలు: సా॥ 2-30, 6-0, 9-30 గం॥

మినర్వా సికింద్రాబాద్. రాహత్ ముషీరాబాద్.

లక్ష్మి వరంగల్.

(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

Edited Printed Published by N. Narottam Reddy MA For the Golkonda Press Ltd at the Golkonda Press Hyderabad Dn.